రామచంద్ర గుహా

# ఆధునిక భారత నిర్మాతలు

తెలుగు సేత

కాకాని చక్రపాణి

దుర్గెంపూడి చంద్రశేఖరరెడ్డి

ఎమెస్కో

# విషయసూచిక


పేపర్‌బాక్ ఎడిషన్‌కు ముందుమాట *xv*

ప్రస్తావన: చరిత్ర నిర్మాతలే చారిత్రకులు కూడా 1

**మొదటిభాగం – భారతీయ చింతనా స్రవంతి ప్రారంభం**

మొదటి భాగానికి ఉపోద్ఘాతం 24

1. మొదటి ఉదారవాది: **రామమోహన్ రాయ్** 29

స్త్రీపురుషుల మధ్య సంబంధాలు

పత్రికా స్వేచ్ఛ

ఆధునిక విద్యా ఆవశ్యకత

**రెండవ భాగం – సంఘ సంస్కర్తలు, సమూల సంస్కరణవాదులు**

రెండవ భాగానికి ఉపోద్ఘాతం 51

2. మహమ్మదీయ ఆధునికవాది: **సయద్ అహ్మద్ ఖాన్** 57

మహమ్మదీయులకు విద్యాబోధన

ఆధునిక పాఠ్య ప్రణాళిక

హిందూస్తాన్ రెండు నేత్రాలు

రాజకీయాలు – విభేదాలు

3. వ్యావసాయిక సమూల సంస్కరణవాది: **జోతిరావ్ ఫూలే** 76

ప్రజాబాహుళ్యానికి విద్యగరపటం

రైతాంగ పరిస్థితి

4. ఉదార సంస్కరణవాది: **గోపాలకృష్ణ గోఖలే** 99

అణగారిన వర్గాల ఉద్ధరణ

హిందూ–ముస్లిం సహకారం గూర్చి

సేవకు పిలుపు

5. సమరశీల జాతీయవాది: **బాల గంగాధర తిలక్** 115

జాతీయ నాయకుడి ఆవశ్యకత

సమరశీల జాతీయవాదావశ్యకత

6. నిమ్నవర్గ స్త్రీవాది: **తారాబాయి షిండే** 129
పురుషులు, స్త్రీల తులన

**మూడవ భాగం - ఒక దేశ నిర్మాణం**

మూడవ భాగానికి ఉపోద్ఘాతం 143
7. **ఎం. కె. గాంధీ** బహుళ కార్యరంగాలు 148
అహింసా శక్తి
బ్రిటిషు ప్రభుత్వానికి సహాయ నిరాకరణ
అస్పృశ్యతా నివారణ
హిందూ-ముస్లిం ఐక్యత - అంతర మత చర్చ
స్త్రీల స్థానం

8. ప్రగాఢ విశ్వజనీయుడు: **రబీంద్రనాథ టాగూర్** 186
భారతదేశం-పశ్చిమ దేశాలు
జాతీయవాదపు మితిమీరిన తనం
సహాయ నిరాకరణతో వచ్చిన సమస్య

9. కుల నిర్మూలకుడు: **బి.ఆర్. అంబేద్కర్** 206
కుల వ్యతిరేక విప్లవం
కుల నిర్మూలన మెలా?
అస్పృశ్యులు గాంధీనెందుకు విశ్వసించరు?

10. ముస్లిం ప్రత్యేకవాది: **ముహమ్మదాలీ జిన్నా** 231
ముస్లిం దేశ రూపకల్పన దిశగా అడుగులు

11. సమూల సంస్కరణవాది: **ఇ.వి. రామస్వామి** 246
మత వంచన
విధవల హక్కులు
గర్భనిరోధం దిశగా
పెళ్లి సంబంధాలు

12. సామాజికవాద స్త్రీవాది: **కమలాదేవి చటోపాధ్యాయ** 267
స్త్రీ ఉద్యమ పరాలోకనం
మత సమస్యపట్ల ఒక సోషలిస్టు దృక్పథం

13. **ఎం.కె. గాంధీ** నవీకృత కార్యరంగం 286
జాతీయవాదంపై పునరాలోకనం

కులవ్యవస్థపై పునరాలోకనం
హిందూ-ముస్లిం సహకారంపై పునరాలోకనం
గ్రామ నవీకరణ, రాజకీయ వికేంద్రీకరణ

**నాల్గవ భాగం - ప్రజాస్వామ్య చర్చ**

నాల్గవ భాగానికి ఉపోద్ఘాతం 315
14. ప్రజాస్వామ్య జ్ఞాని: **బి.ఆర్. అంబేద్కర్** 319
భారత రాజ్యాంగ పరిరక్షణ, వ్యాఖ్యానం

15. **జవహర్‌లాల్ నెహ్రూ** బహుళ కార్యరంగాలు 332
అల్పసంఖ్యాకుల ఆదరణ
ప్రణాళికలు-ఆర్థికవిధానం
ఆసియా సముద్ధరణ
ప్రపంచంలో భారతదేశం
చైనాతో సంఘర్షణ
స్త్రీల హక్కులు

16. హిందూ ఆధిక్యతావాది: **ఎం.ఎస్. గోల్వాల్కర్** 377
హిందూదేశం - దాని శత్రువులు
మహమ్మదీయుల ప్రమాదం
సామ్యవాదం కాదు, హిందూ రాష్ట్ర వాదం

17. దేశీయ సామ్యవాది: **రామ్ మనోహర్ లోహియా** 392
కులం-వర్గం
ఇంగ్లీషు బహిష్కరించండి

18. తృణమూల సమాజవాది: **జయప్రకాశ్ నారాయణ్** 412
రాజకీయ వికేంద్రీకరణకై విజ్ఞప్తి
టిబెట్ విషాదం
కాశ్మీర్‌కు చక్కటి పరిష్కారం
నాగాలాండు సమస్య

19. గాంధేయ ఉదారవాది: **సి. రాజగోపాలాచారి** 442
మన ప్రజాస్వామ్యం
ఆవశ్యకం: స్వతంత్ర చింతన
స్వతంత్రపార్టీ సమర్థన

భారతదేశంలో ఎన్నికల వ్యవస్థ సంస్కరణ
ఆర్థిక వ్యవస్థకు స్వేచ్ఛ కల్పించటం
వెనుకబడిన వర్గాలకు సాయం
మనకు ఇంగ్లీషు ఎందుకవసరం?
మనం వాంఛించే భారతదేశం

20. గిరిజన జాతుల సమర్థకుడు: **వెరియర్ ఎల్విన్** 478
గిరిజనులకు స్వతంత్రం
పృథక్కరణమూ కాదు, ఏకీకరణమూ కాదు

**ఐదవ భాగం – సంప్రదాయ పునర్ ధ్రువీకరణం**

ఐదవ భాగానికి ఉపోద్ఘాతం 497
21. చివరి ఆధునికతావాది : **హమీద్ దల్వాయ్** 501
చరిత్ర బరువు – భారం
లౌకికవాదపు సవాలు
ఉదారవాదుల ఐక్యకూటమికోసం

భరతవాక్యం: ప్రపంచంలో భారతదేశం 517
తదుపరి పఠనానికి మార్గదర్శిని 538
కృతజ్ఞతలు 547
కాపీరైటున్న వారికి కృతజ్ఞతలు 549

# ప్రస్తావన
# చరిత్ర నిర్మాతలే చారిత్రకులు కూడా

**ఆ**ధునిక భారతదేశంలో చెప్పుకోవాల్సిన విషయమేమిటంటే, చరిత్ర సృష్టించిన స్త్రీలు, పురుషులు దాని గురించి కూడ ప్రామాణికంగా రాశారు. దేశ ప్రముఖ రాజకీయవేత్తలు కూడా ప్రముఖ రాజకీయ చింతకులు. ముఖ్యంగా ఆ త్రిమూర్తులు - మోహన్‌దాస్ కె.గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, బి.ఆర్. అంబేద్కర్ - విషయంలో ముఖ్యంగా ఇది వాస్తవమైన విషయం. మొదటి వాడు భారతజాతీయ వాద పిత 1920-1940ల మధ్యకాలంలో బ్రిటిషువారి పరిపాలనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జనాదరణ పొందిన ఉద్యమానికి రూపకల్పన చేశాడు. రెండవ వ్యక్తి దేశం ఆగష్టు 1947లో పుట్టినప్పటినుండి మే 1964 లో తను చనిపోయే వరకు ప్రధానమంత్రిగా పనిచేస్తూ, ఆధునిక భారతదేశాన్ని నిర్మించాడు. దేశ అణగారిన వర్గాల గొప్ప నాయకుడు మూడవవ్యక్తి; దేశ ప్రథమ న్యాయశాఖామంత్రిగా, భారత రాజ్యాంగ ముసాయిదా తయారీని పర్యవేక్షించాడు; అది 1950 జనవరి 26న అమలులోకి వచ్చింది. పోరాటం చేస్తూ, ఉద్యమిస్తూ, నాయకత్వం వహిస్తూ, పరిపాలన చేస్తూ కూడా గాంధీ, నెహ్రూ, అంబేద్కర్‌లు తాము చూసిన, రూపుదిద్దిన ప్రపంచం గూర్చి పెద్ద యెత్తున రాశారు.

భారతప్రభుత్వం ప్రచురించిన గాంధీ *రచనల సంకలనం* (Gandhi, *Collected Works*) 1958-1994 మధ్యకాలంలో తొంభై సంపుటాలకు పైగా ప్రచురితమయింది. నెహ్రూ *రచనల ఏరికూర్చిన సంకలనం* (Nehru, *Selected Works*) యాభై సంపుటాలకు పైగా, అతడి పేరున ఏర్పాటుచేసిన ట్రస్ట్‌వారు ప్రచురించారు. 1980లలో అంబేద్కర్ స్వీయరాష్ట్రం, మహారాష్ట్ర, అతని రచనల పదహారు సంపుటాలను ప్రచురించింది; ప్రతి సంపుటమూ సుమారుగా వెయ్యి పుటలకు మించి వుంటుంది. ఈ రచనల సంకలనం

లేక ఎంపికలో చాల భాగం వాడుకగా వచ్చే ఉత్తరాలు లేక సంభాషణలు అయితే, మిగతాభాగంలో జాతీయ స్వత్వం, ప్రజాస్వామ్యం, మత సాంస్కృతిక సామాజిక వ్యయం లాంటి విషయాలపై విస్తారంగా రాసిన వ్యాసాలు చోటుచేసుకున్నాయి. సామాన్యంగా భారతీయులు (ముఖ్యంగా రచయితలు) సుదీర్ఘత, వాచలతల వైపు ఉన్ముఖులై ఉంటారు; అయితే, ఈ రచయితల విషయానికి వస్తే, పరిమాణం గుణాత్మకతను మింగెయ్యటం జరగలేదు.

రాజకీయ క్రియాశీలత్వం, సిద్ధాంతపరమైన ఆలోచనలు ఈ ముగ్గురు వ్యక్తులకే పరిమితమవలేదు. ఇతర భారతీయ రాజకీయవేత్తలు, సంఘసంస్కర్తలు కూడా నిజాయితీగా రాసే రచయితలే; వీరు తమ స్వీయ, పరిమితరంగాల్లో, తమ కాలపు జనాలను, ఇప్పటి వారినీ కూడా స్పందింపచేసే శక్తిమంతమైన భావాలను వ్యక్తం చేశారు.

రాజకీయ వేత్తలేకాదు, మౌలిక రాజకీయచింతకులు కూడా అయిన ఎంతోమంది ఆధునికభారతంలో ఉండటం అసాధారణమైన విషయం. అయితే ఇది అపూర్వమేం కాదు. కొన్ని ఇతర దేశాల నిర్మాణంలో కూడ క్రియాశీలురు, ఉద్యమకారులు, రచయితలుగా, వాదశీలులుగా కూడా ద్విగుణధర్మం నిర్వర్తించారు. మొదటితరం అమెరికా జాతీయవాదులు – మాడిసన్, హామిల్టన్, జఫర్సన్, ఫ్రాంక్లిన్లు – నిశ్చయంగా కర్మకుశలురే, చింతనాపరులే. అలాగే క్యూబాకు చెందిన జోజె మార్తి, సెనెగల్‌కు చెందిన లియొపాల్డ్ సెంఘూర్, ఘనాకు చెందిన క్వామ్ ఎన్‌క్రూమాలు (José Marti, Leopold Senghor, Kwame Nkrumah) విదేశీ పాలన నుండి తమ దేశాన్ని విముక్తం చేసే ఉద్యమాలలో పాల్గొన్నారు; దాంతోపాటుగానే ముఖ్య ప్రచార రచనలూ చేశారు, పాండిత్య ప్రకర్షతో కూడిన గ్రంథాలూ రాశారు.

తమ ఆవిర్భావ సమయంలోనూ, విషమ ఘడియలలోను దేశాలు చింతనాపర–క్రియాశీలురను ప్రభవింపచేస్తాయి. క్రితం శతాబ్ది మధ్య దశకాల్లో నాజీ జర్మనీ వల్ల ఇంగ్లాండు, ఫ్రాంసుల జాతీయ సార్వభౌమత్వానికి భంగం కలిగే తరుణంలో నిరసనను లేవనెత్తిన దేశభక్తులు ఎంతో స్ఫూర్తిదాయకంగా దాన్ని గురించి రాశారు. రెండవ ప్రపంచయుద్ధానికి ముందు, ఆ తర్వాత కూడా విన్‌స్టన్ చర్చిల్ రాసిన గ్రంథాలు అతనికి సాహిత్యంలో నోబెల్ పురస్కారాన్ని సంపాదించిపెట్టాయి. అలాగే, 1940–1950 ల మధ్య ఛార్లెస్ డి గాల్ వరుసగా సంతులనాత్మక రచనలు చేశాడు; అవి తిరిగి తాజాగా ఫ్రాన్సు, ఫ్రెంచి తనాలను నిర్వచించాయి.

రాజకీయవేత్తను రచయితగా కూడా ఆవిర్భవింపచేసే మరో మూడో సంకటస్థితి ఉంది; ప్రభుత్వవ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకునేప్పుడది సంభవిస్తుంది.